# ప్రజా సమస్యల పరిష్కార పోరాటాల్లో కళాకారుల పాత్ర ఎంతో గొప్పది




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 18 మే 2026 పేజీలు : 8


# భరోసా యాత్రతో సింగరేణి కార్మికులకు నిజంగా భరోసా లభిస్తుందా?

## కార్మిక సంఘాల పోరాటాలతో సింగరేణి సమస్యలకు పరిష్కారం దొరుకుతుందా..?




సింగరేణి కార్మిక రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారిన అంశం సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) ఆధ్వర్యంలో చేపట్టనున్న “తెలంగాణ రక్షణ సేన -- హెచ్ఎంఎస్ భరోసా యాత్ర”. జూన్ 15 నుంచి 20 వరకు సింగరేణి వివిధ ఏరియాల్లో నిర్వహించనున్న ఈ యాత్రపై కార్మిక వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. కార్మికుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార మార్గాలపై పోరాటాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని హెచ్ఎంఎస్ నాయకత్వం ప్రకటిస్తోంది. జేబీసీసీఐ సభ్యుడు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ. కార్మికులకు భరోసా కల్పిస్తూ వారి హక్కుల సాధన కోసం యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. మహిళా నాయకురాలు కల్వకుంట్ల కవిత కూడా ఈ యాత్రలో పాల్గొనే అవకాశముందని హెచ్ఎంఎస్ నాయకులు ప్రకటించడంతో ఈ యాత్రకు మరింత రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. అయితే ఇప్పటివరకు కవిత స్వయంగా పాల్గొనడంపై స్పష్టత ఇవ్వక పోవడం గమనార్హం. ఒకప్పుడు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో కీలక నాయకురాలిగా,సంఘం గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న  కల్వకుంట్ల కవిత, సింగరేణి కార్మికుల్లో బలమైన గుర్తింపు సాధించారు.

# కష్టపడి చదివితే లక్ష్యాలు సాధ్యం



# బెజ్జూర్ పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా

కొము రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని బెజ్జూర్ మండల కేంద్రంలో బెజ్జూర్ పోలీసులు ఎస్సై సర్తాజ్ పాషా ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మేడి లైఫ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మంచిర్యాల్ వారి సహకారంతో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.





# 15వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**మంచిర్యాలరూరల్ మే17(ప్రజాజ్యోతి)** మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక చొరవతో ఎస్సి,ఎస్టి సబ్ ప్లాన్ నిధుల ద్వారా మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ ఎస్సీ కాలనీలో పలు అభివృద్ధి పనులకు మేయర్ ధర్ని మధుకర్ సమక్షంలో డివిజన్ కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు.నూతన డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణంతో పాటు కాలనీ అభివృద్ధికి సంబంధించిన వివిధ పనుల శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్ని మధుకర్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ సల్ల మహేష్ హాజరై అభివద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వారు పేర్కొన్నారు.కాలనీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్,వేంపల్లి మాజీ సర్పంచ్ గోనె సంజీవ్ కుమార్,ఓలపు శారదా రమేష్,సింగరావ్ శామెల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.కాలనీలో డ్రైనేజీ సమస్యలు పరిష్కారమవడంతో పాటు ప్రజలకు మెరుగైన పారిశుధ్య వాతావరణం అందుబాటులోకి వస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం పరిచారు .

# ప్రజా సమస్యల పరిష్కార పోరాటాల్లో కళాకారుల పాత్ర ఎంతో గొప్పది

## :ఘనంగా తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా 4వ మహాసభ

**మంచిర్యాల, 17,మే (ప్రజాజ్యోతి):**ప్రజా సమస్యల పరిష్కార పోరాటాల్లో కళాకారుల పాత్ర ఎంతో గొప్పదని ప్రజానాట్యమండలి సీనియర్ రాష్ట్ర నాయకులు, ఐపిటీఏ జాతీయ సమితి సభ్యులు కే. స్వామి, ఇతర నాయకులు అన్నారు. తెలంగాణ ప్రజా నాట్య మండలి మంచిర్యాల జిల్లా 4వ మహాసభను ఆదివారం సీపీఐ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహాస భకు మామిడి గోపి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. లక్ష్మీనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 1974 నుంచి ప్రజానాట్య మండలి ప్రజా సమస్యలపై పనిచేస్తోందని తెలిపారు. ఈ సంస్థలో ఎన్నో మంది కళాకారులు ఎదిగి సినీ పరిశ్రమకు వెళ్లారని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రజానాట్యమండలి కళాకారుల పాత్ర అమోఘమని, ప్రజల్లో చైతన్యం తీసుకురా వడంలో సంస్థ కీలకంగా పనిచేసింద న్నారు.లక్షలాది మంది పాల్గొనే సభలు కళాకారులు లేకుండా విజయవంతం కావని అన్నా రు. రానున్న రోజుల్లో ప్రజానాట్యమండలిని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యలు, యువతలో పెరుగుతున్న సామాజిక



విపరిణామాలపై కళాజాతలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించాలని పిలుపు నిచ్చారు.అనంతరం ఐపిటీఏ జాతీయ సమితి సభ్యులు కే. స్వామి జిల్లా నూతన కమిటీని ప్రకటించారు.జిల్లా గౌరవ అధ్యక్షుడిగా మిట్టపల్లి పౌలు, జిల్లా అధ్యక్షుడిగా సాధన వేణి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా రాచర్ల చంద్రమోహన్, మామిడి గోపి, బొంకురి రామచందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రేగుంట చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా గడ్డం రమేష్, గోమాస గంగారం, బియ్యాల ఉపేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పులియాల సతీష్, కోశాధికారిగా ఎగ్గెటి రాజేశ్వర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా 12 మంది, కౌన్సిల్ సభ్యులుగా 23 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## 22వ రోజు ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం నిర్వహించిన కొక్కిరాల చారిటబుల్ ట్రస్ట్




**మంచిర్యాల, 17, మే (ప్రజాజ్యోతి):**కీ.శే. శ్రీ కొక్కిరాల రఘు పతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 22వ రోజు ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ల ఆధ్వర్యంలో చేపట్టారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్టాండ్, మార్కెట్, ఐబీ చౌరస్తా, హమాలీవాడ, సీసీసీ కార్నర్, శ్రీరాంపూర్ కాలనీ ప్రాంతాలతో పాటు లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఉత్కూర్ చౌరస్తా వద్ద ప్రజలకు ఉచితంగా అంబలి పంపి ణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పా ర్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజలకు అంబలి అందజేశారు.

## నడిపెల్లి దివాకర్ రావును కలిసిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు



శ్రీరాంపూర్, 17,మే (ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాకు ఆదివారం వచ్చిన సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావును తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పెండ్లి అన్వేష్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు, సింగరేణి ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులు, కార్మిక సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై నాయకులు చర్చించినట్లు తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు సంఘం ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని వారు స్పష్టం చేశారు.

## జంజీరాల రాజం సేవలు చిరస్మరణీయం

**ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**



**మంచిర్యాల, 17,మే (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చెంద్రవెల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా, బెల్లంపల్లి మున్సిపాలిటీ 13వ వార్డు బాబుక్యాంప్ బస్తీ కౌన్సిలర్‌గా, కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా, తెలంగాణ తొలి దశ మరియు మలి దశ ఉద్యమకారుడిగా ప్రజలకు విశేష సేవలు అందించిన కీర్తిశేషులు జంజీరాల రాజం ప్రథమ వర్ధంతిని ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51వ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, జంజీరాల రాజం మరణం బెల్లంపల్లి పట్టణానికి తీరని లోటని అన్నారు. ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన ఆయన సేవలను ఎప్పటికీ మరవలేమని కొనియాడారు. బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి రాజం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.అనంతరం జంజీరాల రాజం చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. "జంజీరాల రాజం అమర్ హై", "జోహార్ జంజీరాల రాజం" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో గజెల్లి వెంకటయ్య, జి లక్ష్మణ్, సిహెచ్ శ్రీనివాస్, టీ మల్లేష్, సాంబమూర్తి, పి తిరుపతి, గోపన్న, అన్వర్, డి కిషన్ సింగ్, ఏ రాజేశం, జంజీరాల నారాయణ, శ్రీరాములు రవి తదితరులు పాల్గొన్నారు.

## వేతనం ఇవ్వాలంటే లంచం డిమాండ్'

**కార్యదర్శిపై నర్సరీ కూలీ ఆరోపణ : కెరమెరిలో కలకలం**



**ఆసిఫాబాద్ మే 17 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ కెరమెరి మండలంలోని కేలి(బి) గ్రామంలో నర్సరీ కూలీ బకాయిల వ్యవహారం కలకలం రేపుతోంది. గ్రామానికి చెందిన సయ్యద్ లాల్ మూడేళ్లుగా నర్సరీలో పనిచేసినా ఇంతవరకు వేతనం అందలేదని వాపోయాడు. తనకు రావాల్సిన రూ.50 వేల బకాయిల కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదిస్తే లంచం డిమాండ్ చేస్తున్నారని బాధితుడు ఆరోపించాడు. 'మూడేళ్లుగా చెమటోడ్చి పనిచేశా. జీతం అడిగితే చేతులు తడపమంటున్నారు. పైసా లేక పస్తులుంటున్నాం' అని ఆవేదన వ్యక్తం చేశాడు. ఉన్నతాధికారులు స్పందించి తన వేతనం ఇప్పించాలని,లంచం అడిగిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరాడు

## నిధులు గోల్‌మాల్.. పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

**బిబ్రాలో రూ.1.02 లక్షలు నిబంధనలకు విరుద్ధంగా డ్రాలి**



**,ఆసిఫాబాద్ మే 17 ప్రజా జ్యోతి** విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శిపై జిల్లా కలెక్టర్ కె. హరిత కొరడా ఝుళిపించారు. దహెగాం మండలం బిబ్రా గ్రామపంచాయతీ కార్యదర్శి డి. సుమలతను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా కార్యదర్శి సుమలత గ్రామపంచాయతీ తీర్మానం, సర్పంచ్, ఉప సర్పంచ్ ఆమోదం లేకుండానే రూ.1,02,297 నిధులను నిబంధనలకు విరుద్ధంగా డ్రా చేసినట్లు తేలిందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర చెల్లింపుల్లోనూ నిబంధనలు పాటించలేదని విచారణలో వెల్లడైంద న్నారు. గ్రామపంచాయతీలో నిధుల చెల్లింపులు పారదర్శకంగా జరగాలని, నిబంధనలు అతిక్రమించినా, సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు

# ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ (ఏఐఏసీఈ)

### ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఏఐసీపీఏ)

### కోల్ పెన్షన్ సమస్యలపై కేంద్ర బొగ్గు మంత్రికి వినతిపత్రం



**మంచిర్యాల, 17 మే ( ప్రజా జ్యోతి ):**కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్ (సీఎంపీఎస్-1998) కింద కోల్ పెన్షనర్లకు సంబంధించిన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ (ఏఐఏసీఈ), ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఏఐసీపీఏ) లకు చెందిన ప్రతినిధి బృందం కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ ప్రతినిధి బృందంలో డి. రామచందర్ రావు, పి.బి. రాయన్న పాల్గొన్నారు. వారు సీఎంపీఎస్-1998 పథకాన్ని సమగ్రంగా పునర్వ్యవస్థీ కరించాలని, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా పెన్షన్ మొత్తాలను సవరించాలని, పెన్షన్ ఫండ్ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయాలని మరియు తుది నిర్ణయం వచ్చే వరకు పెన్షనర్లకు తక్షణ మధ్యంతర ఉపశమనం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.కోల్ పెన్షన్ సమస్య పరిష్కారం కోసం కోల్ కంపెనీల పలువురు మాజీ చైర్మన్లు, సీఎండీలు, డైరెక్టర్లు ఇప్పటికే ప్రధానమంత్రికి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేసిన విషయాన్ని కూడా ప్రతినిధి బృందం మంత్రికి భరించారు.వినతి పత్రాన్ని స్వీకరించిన కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి సమస్యను సానుభూతితో పరిశీలించి, కోల్ పెన్షన్ అంశంపై సంబంధిత అన్ని శాఖలు గంభీరంగా పని చేస్తున్నాయని, సమస్య పరిష్కారం కోసం కృషి కొనసాగుతోందని హామీ ఇచ్చారు.మంత్రి ఇచ్చిన హామీతో దేశవ్యాప్తంగా కోల్ పెన్షనర్లలో కొత్త ఆశలు చిగు రించాయి. పెన్షన్ పెంపు మరియు పెన్షన్ పథకం పునర్వ్యవస్థీకరణ వంటి దీర్ఘకాల సమస్యలకు త్వరలో సానుకూల పరిష్కారం లభించే అవకాశముందని పెన్షనర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

**కలెక్టర్ హరిత**

**విద్యా విజయోత్సవంలో టాపర్లకు నగదు పురస్కారాలు**



**ఆసిఫాబాద్ మే 17 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. ఆదివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'విద్యా వారోత్సవాల ముగింపు - విద్యా విజయోత్స వం' కార్యక్రమానికి అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీశ్ బాబు, గ్రంథాలయ చైర్మన్ కాండె అనిల్ కుమార్, మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాశ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదం డ్రులు పిల్లలను ప్రోత్సహించి ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. ఎంఈవోలు ప్రభుత్వ సౌకర్యాలను ప్రజలకు తెలియజేసి ప్రవేశాలు పెంచాలని సూచించారు. అనంతరం పదో తరగతిలో జిల్లా టాపర్లుగా నిలిచిన ముగ్గురు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల జిల్లా టాపర్లు ముగ్గురు, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేశారు. మండల టాపర్లు, ఉల్లాస్ వాలంటీర్లకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో డీఈవో లలిత, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, పీఏసీఎస్ చైర్మన్ అలీ బిన్ అహ్మద్, మున్సిపల్ వైస్ చైర్మన్ అహ్మద్, ఏసీజీఈ జనార్దన్, క్వాలిటీ కో-ఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, కో-ఆర్డినేటర్లు లతీఫ్, శాంతి కుమార్, భాగ్యలక్ష్మి, ఎంఈవో రాథోడ్ సుభాష్, వివిధ మండలాల విద్యాధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ,మండల, పట్టణ అధ్యక్షులను సన్మానించిన నాయకులు



**ఖానాపూర్ మే 17( ప్రజా జ్యోతి )** ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఖానాపూర్ మండల పట్టణ అధ్యక్షులుగా నియమితులైన జంగిల్ శంకర్ గౌరె గంగాధర్ లను ఖానాపూర్ ప్రాంత కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఘనంగా సన్మానించారు రానున్న రోజుల్లో జరగన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పదకొండవ వార్డు కౌన్సిలర్ రాజురా సత్యం ఏడో వాడు కౌన్సిలర్ నిమ్మల రమేష్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్ మాజీ మార్కెట్ చైర్మన్ కడార్ల గంగా నరసయ్య నాయకులు జన్నారపు శంకర్ నేత శ్యామ్ ద్యావతి రాజేశ్వర్ మేదరి రాజేశ్వర్ మండల సర్పంచ్ల ఫోరం కార్యదర్శి పోలంపల్లి సచిన్ కుమార్ బక్క శెట్టి కిషోర్,చింతపండు రవికుమార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# పనిముట్ల కొరతపై యాజమాన్యం స్పందించాలి

**సీఐటీయూ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్**



**మంచిర్యాల, 17,మే (ప్రజా జ్యోతి) :** సింగరేణి గనుల్లో కార్మికులు పనిచేయడానికి అవసరమైన పనిముట్ల కొరత రోజురోజుకు పెరుగుతోందని, దీనిపై యాజమాన్యం స్పష్టమైన వివరణ ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, డ్రిల్ బిట్లు, డ్రిల్ రాడ్లు, కీలలు, గ్లౌజులు, గర్వెట్, ఎస్‌డీఎల్ స్పేర్ పార్ట్స్, నాణ్యమైన షాట్ ఫైరర్ కేబుల్స్ వంటి కీలక పనిముట్ల కొరత కారణంగా గనుల్లో పనిచేస్తున్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా కోల్ కట్టర్, సపోర్ట్ మెన్, ట్రామర్, లైన్‌మెన్ కార్మికుల పనితీరుపై ఈ కొరత ప్రభావం చూపు తోందన్నారు. మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాల్లో ఈ సమస్యలపై యాజమాన్యం కార్మికులకు పూర్తి వివరాలు తెలియ జేయాలని, సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. గెలిచిన కార్మిక సంఘాలు సమస్య పరిష్కారంలో చొరవ చూపకుండా కేవలం ప్రకటనలకే పరిమితమవు తున్నాయని విమర్శించారు. సంస్థకు రావాల్సిన బకాయిలు వసూలు కాకపోవడం వల్ల సంస్థపై పడుతున్న ఆర్థిక భారం ఎంత ఉందో, గత రెండేళ్లుగా సంస్థ అభివృద్ధి కోసం కేటాయించిన నిధుల తో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారో కూడా కార్మికులకు వెల్లడించాల ని డిమాండ్ చేశారు. అలాగే మల్టీ డిపార్ట్మెంట ల్ సమావేశాల్లో కార్మిక సమస్యలపై మాట్లాడిన కార్మికులను తర్వాత ఇబ్బందులకు గురిచేయకుండా, వారి పని ప్రదేశాల్లో ఎదురయ్యే సమస్యలను సానుకూలంగా విని పరిష్కారా నికి చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి సూచించారు.

# బెజ్జూర్ పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా

**మెడి లైఫ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎస్సై సర్తాజ్ భాష ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం:**

**ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి.పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారు:**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్:**





**మే 17 సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొము రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని బెజ్జూర్ మండల కేంద్రంలో బెజ్జూర్ పోలీసులు ఎస్సై సర్తాజ్ పాషా ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మెడి లైఫ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మంచిర్యాల్ వారి సహకారంతో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నీతిక ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులో సుమారు 500 మంది ప్రజలు పాల్గొని ఈసీజీ,2 డి, ఈకో, షుగర్ బీపీ చెక్ అప్ కంటి పరీక్షలు వంటి వివిధ వైద్యపరీక్షలు చేయించుకున్నారు. జనరల్ మెడిసిన్, ఫాల్మానాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ, రేడియాలజీ, జనరల్ సర్జరీ న్యూరో ఫిజీషియన్, డెంటల్,ఇ.ఎన్.టి వైద్యులు చికిత్సలు నిర్వహించారు. 50 మందికి కంటి అద్దాలు అందజేశారు.ఈ సందర్భం గా ఎస్పీ నితికా పంత్ మాట్లాడుతూ. పోలీసులు ప్రజల ఆరోగ్యం పై దృష్టి సారించాలని సూచించా రు. ప్రజలు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేకవ్యాధులను ప్రారంభ దశలోనేగుర్తించినివారించ వచ్చని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్య మైన వైద్య సేవలు అందించడం కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలుఎంతో ఉపయోగ కరమని పేర్కొన్నారు. అలాగే ప్రజలకు పోలీసు లు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటారని, ఏ సమస్య వచ్చినా సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా డయల్ 100ను సంప్ర దించాలని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతతో పాటు ఆరోగ్య సంక్షేమం పట్ల కూడా బాధ్యతతోపనిచేస్తుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్ర మాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎస్పి వాహిదుద్దీన్ ,కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, బెజ్జూర్ సబ్ ఇన్స్పెక్టర్ సర్తజ్ పాషా వైద్య బృందం, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరుబయట నిద్ర అపాయం-ఇంట్లో నిద్రించడమే సురక్షితం.ఎస్.ఐ ఉదయ్ కిరణ్



**జన్నారం,మే17(ప్రజాజ్యోతి)** ఎండాకాలంలో ఆరుబయట నిద్రించడం అపాయమని ఇంట్లోనే నిద్రించడం సురక్షితమని జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు. ఎండాకాలంలో కొంతమంది రాత్రి వేల ఆరుబయట నిద్రిస్తున్న సమయంలో చైన్ స్నాచింగ్ మ్యాచింగ్ సంఘటనలు జరుగుతున్నాయని, కావున కావున ఇంట్లోనే నిద్రపోవడం సురక్షితమని అన్నారు. వేసవి సెలవుల్లో ఊర్లోకి వెళ్లినప్పుడు ఇంట్లో ఉన్న బంగారాన్ని బ్యాంక్ లాకర్లో గానీ లేదా ఇంట్లోనే సురక్షితమైన స్థలాల్లో దాచి ఉంచాల ని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని కోరారు. ఇళ్లల్లో గాని, పరిశ్రమలలో గాని,ఇతరత్రా పనులకు ఇతర రాష్ట్రాలకు చెందిన వర్కర్లు ఉంటే వారి పూర్తి వివరాలను పోలీస్ స్టేషన్లో అందించాలని తెలిపారు.

## కొంతమంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు

**చెన్న సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ చెన్నూర్ పట్టణ అధ్యక్షులు**




**మంచిర్యాల, 17, మే (ప్రజా జ్యోతి)** చెన్నూర్ నియోజకవర్గంలో కొందరు నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ చెన్నూర్ పట్టణ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, కిరాయి కార్యకర్తలను ముందుకు తెచ్చి కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.ఏ పార్టీలో నూ ఎక్కువ కాలం నిలవలేని పరిస్థితి వారి రాజకీయ స్వభావానికే నిదర్శన మన్నారు. ప్రజలు చాలాకాలంగా వారి వ్యవహార శైలిని గమనిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు సాధారణ స్థితిలో ఉన్న వారు ఇప్పుడు ప్రజల సొమ్ముతో ఆస్తులు కూడబెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.మాజీ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి రైతుల సమస్యలపై వెంటనే స్పందించి నష్టపరిహారం ఇప్పించిన ఘనత ఆయనదేనని చెన్న సూర్యనారాయణ అన్నారు. రైతులను ఆదుకునే నాయకత్వం వివేక్ వెంకటస్వామిదేనని, ఎన్నికల ముందు డబ్బులు పంచి రాజకీయ లాభాలు చూసుకునే వ్యక్తి కాదని స్పష్టం చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో కోట్లు ఖర్చు చేసి కార్యకర్తలను మోసం చేశారని, నాయకుల పేరుతో వచ్చిన నిధులు కార్యకర్తలకు అందకుండా చేశారని ఆరోపించారు. వెంకటేష్ నేతను కూడా మోసం చేసి డబ్బులు కాజేశారని విమర్శించారు.పేదల సమస్యలను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారని, ప్రజల కష్టార్జిత డబ్బులను కూడా వదల్లేదని మండిపడ్డారు. కొత్త బస్టాండ్ ప్రాంతంలో జరిగిన పంచాయతీల వల్ల పలువురు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇకనైనా ప్రజలతో మమేకమై మానవత్వంతో రాజకీయాలు చేయాలని హితవు పలికిన చెన్న సూర్యనారాయణ, భవిష్యత్తులో డాక్టర్ వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణపై అసత్య ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ తగిన విధంగా సమాధానం ఇస్తుందని అన్నారు.

# భరోసా యాత్రతో సింగరేణి కార్మికులకు నిజంగా భరోసా లభిస్తుందా..?

## కార్మిక సంఘాల పోరాటాలతో సింగరేణి సమస్యలకు పరిష్కారం దొరుకుతుందా..?

**మంచిర్యాల, మే 17 (ప్రజాజ్యోతి):** సింగరేణి కార్మిక రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారిన అంశం సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) ఆధ్వర్యంలో చేపట్టనున్న "తెలంగాణ రక్షణ సేన -- హెచ్ఎంఎస్ భరోసా యాత్ర". జూన్ 15 నుంచి 20 వరకు సింగరేణి వివిధ ఏరియాల్లో నిర్వహించనున్న ఈ యాత్రపై కార్మిక వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. కార్మికుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార మార్గాలపై పోరాటాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని హెచ్ఎంఎస్ నాయకత్వం ప్రకటిస్తోంది. జేబీసీసీఐ సభ్యుడు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ. కార్మికులకు భరోసా కల్పిస్తూ వారి హక్కుల సాధన కోసం యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. మహిళా నాయకురాలు కల్వకుంట్ల కవిత కూడా ఈ యాత్రలో పాల్గొనే అవకాశముందని హెచ్ఎంఎస్ నాయకులు ప్రకటించడంతో ఈ యాత్రకు మరింత రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. అయితే ఇప్పటివరకు కవిత స్వయంగా పాల్గొనడంపై స్పష్టత ఇవ్వక పోవడం గమనార్హం. ఒకప్పుడు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో కీలక నాయకురాలిగా,సంఘం గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న కల్వకుంట్ల కవిత, సింగరేణి కార్మికుల్లో బలమైన గుర్తింపు సాధించారు. సంఘానికి గౌరవాధ్యక్షురాలిగా కొనసాగిన సమయంలో కార్మిక సంఘ నిర్ణయాల నుంచి కమిటీ నియామకాల వరకు ఆమె ప్రభావం స్పష్టంగా ఉండేదని కార్మిక వర్గాలు గుర్తుచేసుకుంటున్నాయి. ఫిట్ సెక్రటరీల నుంచి రాష్ట్ర నాయకత్వం వరకు అనేక పదవుల విషయంలో కూడా ఆమె అభిప్రాయానికే ప్రాధాన్యం ఉండేదని చెబుతున్నారు. అయితే రాజకీయ పరిణామాలు, ఎన్నికల పరాజయం, వివిధ వివాదాల తర్వాత ఆమెను పక్కకు పెట్టి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బాధ్యతలు అప్పగించడం జరిగింది. అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో కవిత హెచ్ఎంఎస్‌కు చేరి గౌరవాధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. ఇటీవల ఆమె " తెలంగాణ రక్షణ సేన" పేరుతో కొత్త రాజకీయ పార్టీని స్థాపించి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాల విధానాలపై విమర్శలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో " సింగరేణి భరోసా యాత్ర " లో కవిత పాల్గొంటే కార్మికుల స్పందన ఎలా ఉంటుందన్నది ఆసక్తిగా మారింది. ఒకప్పుడు లాగే కార్మికులు ఆమెకు స్వాగతం పలుకుతారా, లేక ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భిన్నంగా స్పందిస్తారా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా ప్రస్తుతం సింగరేణి సంస్థ ఆర్థిక,




పరిపాలనా సంక్షోభంలో ఉందని వివిధ కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీతో పాటు సీఐటీయూ, బీఎంఎస్, హెచ్ఎంఎస్ తదితర సంఘాలు సంస్థ సమస్యలపై ఉద్యమాలకు సిద్ధమవుతున్నాయి. అవసరమైతే సమ్మెకు కూడా వెనుకాడబోమని హెచ్చరిస్తున్నాయి. ముఖ్యంగా సింగరేణికి రావాల్సిన 51 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని, మారు పేర్ల సమస్య పరిష్కరించాలని, మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని, కొత్త గనులు ప్రారంభించాలని తదితర ముఖ్య సమస్యలపై కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కెంగర్ల మల్లయ్య కూడా ఇటీవల టీబీజీకేఎస్ నుంచి బయటకు వచ్చి " తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య" పేరుతో కొత్త కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ సిత్రం ఏమిటంటే షార్ట్ కట్ లో ఇది కూడా "టీబీజీకేఎస్" లాగానే ఉంటుంది సుమా. రాజకీయంగా మాత్రం కేసిఆర్ భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్ ) లోనే కొనసాగుతున్నారు. ఒకప్పుడు కల్వకుంట్ల కవితతో కలిసి పనిచేసిన మల్లయ్య ఇప్పుడు వేర్వేరు మార్గాల్లో కార్మిక రాజకీయాల్లో కొనసాగుతుండటం కూడా సింగరేణి వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది. సింగరేణిలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఏ రాజకీయ పార్టీ గానీ, ఏ కార్మిక సంఘం గానీ ముందుకు వచ్చినా నల్ల సూర్యులుగా పేరొందిన కార్మికులు ఆదరిస్తారని పరిశీలకులు అభిప్రాయపడు తున్నారు. అయితే సంఘాల మధ్య విభేదాలు, వేర్వేరు పోరాటాల కంటే ఐక్య పోరాటమే కార్మికులకు మేలు చేస్తుందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. సింగరేణి సంస్థ నిలదొక్కుకోవాలని, కార్మికులకు న్యాయం జరగాలని, కొత్త గనులు రావాలని ప్రతి కార్మిక కుటుంబం ఆశగా ఎదురుచూస్తోంది.

# ఆదిలాబాద్ మార్కెట్ పరిధి రైతుల జొన్నల కే ప్రాధాన్యం

షెడ్యూల్ ప్రకారమే జొన్నలు తీసుకురావాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ బో రంచు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో, మే 17, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ వ్యవసాయ మా ర్కెట్ పరిధిలోకి వచ్చే రైతులు మాత్రమే జొన్నలను ఆదిలా బాద్ మార్కెట్ యార్డుకు తీ సుకురావాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బో రంచు శ్రీకాంత్ రెడ్డి సూచించా రు.దళారులు ఇతర ప్రాంతాల నుండి జొన్నలను ఆదిలాబాద్ మార్కెట్‌కు తీసుకువస్తున్నా రనే సమాచారంతో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయ న వెల్లడించారు. ముందుగా ఆదిలాబాద్ వ్యవసాయ మా ర్కెట్ పరిధిలోని రైతుల జొన్నల కొనుగోలు పూర్తి చేసిన అ నంతరం జిల్లాలోని ఇతర ప్రాంతాల రైతుల జొన్నల కొ నుగోలు చేపడతామని స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రకారం జొ న్నలు తీసుకువచ్చిన రైతుల కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రతి రైతు తప్పనిసరిగా అధికారులు కేటాయించిన షెడ్యూల్ ప్రకారమే మార్కెట్ యార్డుకు జొన్నలను




తీసుకురావాలని కోరారు.శనివారం మార్కెట్ యార్డును సందర్శించిన శ్రీకాం త్ రెడ్డి కొనుగోలు ప్రక్రియను పరిశీ లించి రైతులతో మాట్లా డారు. రైతులకు ఎలాంటి ఇ బ్బందులు కలగ కుండా చర్య లు తీసుకుంటామని, మార్కె ట్ లో పారదర్శకంగా కొనుగో ళ్లు నిర్వహిస్తామని తెలిపారు.

## వ్యవసాయ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.





**జన్నారం,మే17(ప్రజాజ్యోతి)**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జన్నారం మండల అధ్యక్ష, కార్యదర్శులను ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా పూసవేర్ల రాజన్న,అధ్యక్షుడిగా మగ్గిడి జయ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముందుగా జన్నారంలో జరిగిన సంఘం సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కొండగుర్ల లింగన్న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం ఎల్లప్పుడూ రైతులు, రైతు కూలీల హక్కుల కోసమే నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. నూతన కమిటీతో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. నూతన కమిటీ రైతులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చే యాలన్నారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా నూతన కమిటీ కృషి చేయాలని కోరారు. కార్య క్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతు కడుపు కొట్టిన మంటలు

-ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

**నేరడిగొండ మే17( ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని బొందడి గ్రామంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. చేతికి అంది వచ్చిన జొన్న పంట అగ్నిప్ర మాదంలో పూర్తిగా కాలి బూడిద వడంతో ఓ రైతు తీవ్రంగా నష్టపోయాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బొందడి గ్రామానికి చెందిన రైతు ఆడే గుణవంత్ రావు తనకున్న సుమారు 30 కుంటల పొలంలో జొన్న పంటను సాగు చేశారు.



పంట చేతికి రావడంతో కోతలు కోసి, గింజలను కుప్పగా పోసి తార్పాలిన్ కప్పి ఉంచారు. అయితే, పక్క చేనులో వ్యర్థాలను తగులబెట్టేందుకు పెట్టిన మంటలు ఒక్కసారిగా పొరలుపొరలుగా ఎగసిపడి, పక్కనే ఉన్న గుణవంత్ రావు జొన్న కుప్పపైకి వ్యాపించాయి.ఎండ తీవ్రత, గాలి తోడవడంతో మంటలు క్షణాల్లో జొన్న కుప్పను చుట్టుముట్టాయి. గమనించిన స్థానికులు, తోటి రైతులు మంటలను అదుపు చేసేందుకు శ్రమించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. తార్పాలిన్‌తో పాటు కుప్పగా పోసిన జొన్న గింజలన్నీ కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. 96,000 వరకు నష్టం వాటిల్లి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఎంతో కష్టపడి పండించిన పంట కళ్లముందే బూడిద కావడంతో బాధితుడు గుణవంత్ రావు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాడు. 30 కుంటల దిగుబడి పూర్తిగా నశించిపోవడంతో పెట్టుబడి కూడా దక్కక సదరు రైతు కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి, ఘటనా స్థలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రభుత్వం స్పందించి బాధితుడు గుణవంత్ రావుకు తక్షణమే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## అదిలాబాదులో ఎయిడ్స్ ని వారణ పై కొవ్వొత్తుల ర్యాలీ

**జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈశ్వర్ రాజ్**




**ఆదిలాబాద్ బ్యూరో, మే 27, (ప్రజా జ్యోతి)** జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాలనుసారం తె లంగాణా రాష్ట్ర ఎయిడ్స్ ని యంత్రణ మండలి సహకారం తో ఆదిలాబాదు జిల్లా ఎయి డ్స్ నియంత్రణా, నివారణా వి భాగం ఆధ్వర్యంలో ఆదిలా బాద్ లో ఆదివారం 43 వ ప్రపంచ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వ హించారు. ఈ ర్యాలీని అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖా ధికారి డా. ఈశ్వర్ రాజ్ జెండా ఊపి ప్రారంభించారు. అ నంతరం ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నుండి కొవ్వత్తు లతో వినాయక చౌక్ వరకు ర్యాలీని నిర్వహించారు. అనంతరం కొవ్వొత్తు లను రెడ్ రిబ్బన్ ఆకారంలో అమర్చి హెచ్ ఐ వి తో మరణించిన వారికి రెండు నిముషాలు శ్రద్ధాంజలి ఘ టించారు. ఈ సందర్భంగా డా. ఈశ్వర్ రాజ్ మాట్లాడు తూ ప్రజలు హెచ్ ఐ వి /ఎయి డ్స్ గురించి అవగాహనా కల్గి ఉండాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, హెచ్ ఐ వి తో మరణించిన వారికి శ్రద్ధాం జలి, హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారి జీవతాలకు వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ప్రతి సం వత్సరం మే నెల మూడవ ఆ దివారం ఈ క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. అందరూ హెచ్ ఐ వి గురించి పూర్తి సమాచా రాన్ని తెలుసుకొని నివారణ పద్ధతులు పాటించాలని, ఉచి త పరీక్షలు చేయించుకోవాల ని, ప్రతి గర్నమెంటు ఆసుపత్రి లో ఉచిత పరీక్ష అందుబాటు లో ఉన్నాయని తెలిపారు. ప్ర తి గర్భిణీ హెచ్ ఐ వి పరీక్ష లు చేయించుకోవాలని, హెచ్ ఐ వి ఉన్న తల్లి నుండి బిడ్డకు రా కుండా మందులు ఉన్నాయ ని, గవెర్నమెంట్ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకోవాలని తెలిపారు. జిల్లా ఎయిడ్స్ ని యంత్రణ ప్రోగ్రాం మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో హెచ్ ఐ వి మరణాల సంఖ్య తగ్గించాలని, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డి పి ఎం వోలు వామన్ రావ్, రమేష్,రాజశేఖర్, భాగ్యలక్ష్మి, సాయినాథ్, సరిత, భానురే ఖ, ఏ ఆర్ టి, టీబీ, కార్యాల య సిబ్బంది పాల్గొన్నారు.

## బస్సు వచ్చే.. సంబరం తెచ్చే




**బోథ్, మే 17 (ప్రజా జ్యోతి)**బస్సు వచ్చే సంబ రాన్ని తెచ్చే అని దన్నూ రు బి ఆర్ ఎస్ నాయ కులు పేర్కొ న్నారు. బోథ్ మండలంలోని దన్నూరు బి చుట్టుపక్కల మారు మూల గ్రామాలకు పల్లె వెలుగు బస్సు ను ప్రజా ప్రభుత్వం ప్రారంభించి ఆ గ్రామాల ప్రజలలో ఎంతో సంతోషాన్ని నింపింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవతో ఎన్నడు పల్లె వెలుగు బస్సులకు నోచుకోని మారుమూల గ్రామాలు నేడు ఆయన దృఢ సంకల్పంతో ఈరోజు ఆ కల నెరవేరిందని పేర్కొ న్నారు. అలాగే ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు ఆ గ్రామాల ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేయడమే కాకుండా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లుగా పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఆర్టీసీ సిబ్బందికి బిఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే లక్ష్యాలు సాధ్యం

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 17,మే (ప్రజా జ్యోతి):**విద్యార్థులు కష్టపడి చదివితే ఎంచుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించవచ్చని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక--99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "విద్యా వారోత్స వాలు విద్య విజయోత్సవ దినోత్సవం" కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్యతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడలు, అదనపు గదులు తదితర సదుపాయాలు కల్పిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు పై తరగతుల్లో మరింత నిబద్ధత, క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఏకాగ్రతతో కృషి చేయాలని సూచించారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఇదే అంతిమ విజయం అనుకోకుండా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య మాట్లాడుతూ జిల్లాలో 2023-24 విద్యా సంవత్సరంలో 91.4 శాతం, 2024-25లో 96.54 శాతం, 2025-26లో 97.20 శాతం ఫలితాలు నమోదయ్యాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తు న్నారన్నారు. ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఈ ఫలితాలు సాధ్యమ య్యాయని తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 1.27 లక్షలు ఉండగా, 2025-26లో అది 1.32 లక్షలకు పెరిగిందని, విద్యార్థుల నమోదు 3.75 శాతం పెరిగిందని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వ పాఠశాలలు అద్భుతంగా పనిచేస్తున్నాయని చెప్పారు.



అనంతరం జిల్లాలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 10వ తరగతి, ఇంటర్మీడియట్, క్రీడా విభాగాల విద్యార్థులను సన్మానించి ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేల నగదు పురస్కారం, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. "అమ్మకు అక్షరమాల (ఉల్లాస్)" కార్యక్రమంలో విశేష సేవలు అందించిన వాలంటీర్లను, రాష్ట్రస్థాయిలో కళావైభవం, హస్తకళల్లో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను కూడా సత్కరించారు. 10వ తరగతిలో లసెట్టి శ్వేత (582) -- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్, జాడి ఆంజనేయ ప్రసాద్ (577) -- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలమడుగు, కట్ల సాకేత (577) -- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియట్ విభాగంలో మెండు అమూల్య (992), కొమ్మల స్వతంత్ర (992), నక్క ఊర్వశి (991), అలిపిరెడ్డి వైశాలి (966), పాల్త్య ప్రవంతి (986) ఉత్తమ ఫలితాలు సాధించారు. క్రీడా విభాగంలో గుడిమల్ల శ్రీ వర్షిని అండర్-17 వాలీబాల్‌లో, గాలిపెల్లి అను అండర్-17 ఫుట్‌బాల్‌లో, కారు విష్ణు అండర్-14 సాఫ్ట్‌బాల్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచినట్లు అధికారులు తెలిపారు. హస్తకళలు, సాంస్కృతిక పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రశంసా పత్రాలు పొందిన బండ శాంకరి, సుంకరి లక్ష్మి, బొలిశెట్టి బుచ్చన్న, ఏ. వెంకటరాజమ్మలను జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్తలు ముత్యబోయిన భరత్ కుమార్, జంబోజు సత్తయ్య, కె. విజయలక్ష్మి, కుమ్మరి కృష్ణమూర్తి, అడిచెర్ల రాజ్ కుమార్, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్యకర్తను పట్టించుకోరా?' నాయకత్వంపై నేతల నిప్పులు

**రాజీనామాలతో అసిఫాబాద్ కాంగ్రెస్ ఖాళీ?**

**అంతర్గత కుమ్ములాటలే కారణమా?**

**మౌనంలో మునిగిన జిల్లా కాంగ్రెస్ పెద్దలు**

**ప్రకటన కోసం ఉత్కంఠగా శ్రేణులు**

**ఆసిఫాబాద్ మే 17 ప్రజా జ్యోతి :**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్‌లో రాజీనామాల ప్రకంపనలు మొదలయ్యాయి. ఆసిఫాబాద్ మున్సిపాలిటీకి చెందిన పలువురు కౌన్సిలర్లు, పార్టీ కీలక నేతలు, మేజర్ రాజంపేట గ్రామ పంచాయతీ నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా గుడ్‌బై చెప్పేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు ప్రచారం హల్‌చల్ చేస్తోంది. నాయకత్వం నిర్లక్ష్యం, అంతర్గత విభేదాలు, క్షేత్రస్థాయి కార్యకర్తలకు గుర్తింపు కరువవడంతో అసంతృప్తి సెగలు తీవ్రమయ్యాయి. ఏళ్ల తరబడి జెండా మోసిన వారిని పట్టించుకోకపోవడమే అసలు కారణమని స్థానిక నేతలు గుసగుసలాడుతున్నారు. 'కష్టపడ్డ కార్యకర్తను విస్మరిస్తే ఫలితం ఇలాగే ఉంటుంది' అంటూ పార్టీ వర్గాల్లోనే బాహాటంగా చర్చ జరుగుతోంది. ఒక్కసారిగా అందరూ రాజీనామా చేస్తే జిల్లా కాంగ్రెస్‌కు కోలుకోలేని దెబ్బ తగలడం ఖాయమని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అయితే ఈ వ్యవహారంపై జిల్లా కాంగ్రెస్ పెద్దలు ఇప్పటివరకు నోరు మెదపలేదు. మౌనం వీడతారా? సర్దుబాటు చేస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.

# జీవో నెం 3 ని పునరుద్ధరించాలి

ఇందిరమ్మ, పీఎం జన్ మన్ ఇండ్ల నిర్మాణానికి ఫారెస్ట్ అ డ్డంకులు తొలగించాలి
ఏజెన్సీ డిఎస్ సి వేయాలి ఆశ్రమ సి ఆర్ టి లను రెగ్యు ల రైజ్ చేయాలి
కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరంను కలిసి వినతిపత్రం అందజే సి న టిఏజిఎస్ రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి పూసం సచిన్




**ఆదిలాబాద్ బ్యూరో, మే 17, (ప్రజా జ్యోతి)** 5 వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ యువతకు వందశా తం రిజర్వేషన్ కల్పించే జీవో నెం 3 ను పునరుద్ధరణ చేయాలనీ, పీఎం జన్ మన్, ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణానికి ఫారెస్ట్ అడ్డంకులు లేకుండా చూడాలని, తెలంగాణ రాష్ట్రంలో స్పె షల్ ఏజెన్సీ డిఎస్సి వేయాల ని,గిరిజన పాఠశాలలో పనిచే స్తున్న సిఆర్ టి లను రెగ్యుల రైజ్ చేయాలనీ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టి ఎ జిఎస్)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. ఆదివారం న్యూ ఢిల్లీ లో కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ క్యాబినెట్ మంత్రి జువల్ ఓరం ను మాజీ రాజ్యసభ సభ్యులు బృందా కరత్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి వెంకట్ లతో కలిసి ఆదివాసీల సమ స్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగాల భర్తీ ఆ దివాసీ అభ్యర్థులతో భర్తీ చేయాలనీ దానికోసం జీవో 3 పునరుద్ధరణ చేయాలనీ కోరారు. ఫారెస్ట్ నిబంధనల పేరుతో ఆదివాసీ గ్రామాల్లో ఇళ్లు, రోడ్లు, బోర్లు వేయకుండా ఫారెస్ట్ శాఖ అడ్డ పడటం ఆదివా సీలను ప్రభుత్వ పథకాలకు దూరం అవుతున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. గిరిజన యువత ఉద్యోగాల కల్పనకు స్పెషల్ ఏజెన్సీ డిఎస్సీ వేయా లని,గిరిజన విద్యాసంస్థల్లో పని చేస్తున్న సి ఆర్టి టీచర్స్ అర్హులైన అందరిని రెగ్యులరై జ్ చేయాలనీ డిమాండ్ చేశా రు. ఐటిడిఏ నిధులు లేక ఉ త్సాహ విగ్రహంలా మారాయని, ప్రతి ఐటిడిఏకు స్పెషల్ ఫండ్ 300 కోట్లు కేటాయించి ఐటిడిఏ లోని 29 శాఖలు ప ని చేసేలా ఆదివాసీలు మౌళిక సమస్యలు పరిష్కారం అయ్యే లా చూడాలని కోరారు. ఆది వాసీలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రతి ఐటిడిఏ ప్రాంతం లో సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ఆదివాసీలను అడవులకు దూరం చేసే లా కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్ర లోని తాడోబా,రాణి దుర్గ వతి, కవ్వాల్ టైగర్ జోన్ కలుపుతూ తెస్తున్న టైగర్ కారిడార్ ను రద్దు చేయాలనీ తెలం గాణ ప్రభుత్వం తెచ్చిన జీవో 49 రద్దు చేయాలనీ కోరారు. ఆదివాసీలపై ఫారెస్ట్ శాఖ చే స్తున్న దాడులను తక్షణమే ఆ పాలని కోరారు.2006 అటవీ హక్కుల చట్టం అమలు చేసి ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములకు హక్కు పత్రా లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్క రించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి


మోటార్ సైకిల్ నూకుతూ నిరసన వ్యక్తం చేసిన ఎ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి మేస్రం భాస్కర్




**ఆదిలాబాద్ బ్యూరో, మే 17, (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రో ల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మేస్రం భాస్కర్ డి మాండ్ చేశారు. కేంద్ర ప్రభు త్వం పెట్రోల్, డీజిల్ పైన 3 రూపాయలు చొప్పున పెంచ డాన్ని నిరసిస్తూ నేడు ఎ ఐ వై ఎఫ్ ఆదిలాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ చౌక్ నుండి బాబు జగజీవన్ రావు చౌక్ వరకు మోటార్ సైకిల్ ని లాగుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దూరదృష్టి లేకపోవడం వల్లనే నేడు దేశంలో చమురు సంక్షోభం ఏర్పడిందని, గత పది సంవత్సరాల నుండి బ్యారెల్ ధరలు తగ్గి నప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించకుండా పెట్రోల్ కంపెనీ లు లాభాలు అర్జించి నేడు రెండు నెలలోనే నష్టాలు పేరుతో పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం తుగ్లక్ చర్యని అని విమ ర్శించారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించి ప్రజలకు క్షమా పణ చెప్పాలని కోరారు. అమె రికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి మోడీ రష్యా నుండి చమురు కనుగోలును తగ్గించ డం వల్లే ఈ సమస్య ప్రధాన కారణమని, మోడీ తన స్నేహి తుడైన ఆదానిని రక్షించడానికి దేశ విదేశాంగ విధానాన్ని, దౌత్య నీతిని ట్రంప్ కు దాసోహ మై దేశ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చమురు బారెల్ ధర బిజెపి ప్రభుత్వంతో పోల్చుకుంటే ఎక్కువగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ హయాం లో పెట్రోల్, డీజిల్ ధరలు త క్కువ ఉండేదని కానీ బిజెపి ప్రజల కోసం చేస్తున్నానని చె ప్పి పెట్రోల్ డీజిల్ ధరలను 100 రేట్లు పెంచడం వెనకాల మోడీ బిజెపి ప్రజల కోసం కా కుండా కార్పొరేట్ల కోసమే పని చేస్తు న్నట్లు స్పష్టంగా కనిపి స్తుందని అన్నారు. ప్రజలు తి రుగుబాటు తప్పదని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ వై ఎఫ్, జిల్లా నాయకులు, ఆకాష్, గజానంద్, రవి, బాబూ, హరీష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు.. పల్లె వెలుగు

-పచ్చ బస్సు రాకతో పరవశించిన ప్రజానీకం
-పంపిన ప్రభుత్వం-మురిసిన జనం
-ప్రజా ప్రభుత్వానికి ప్రజల ప్రశంసలు




**బోథ్, మే 17 (ప్రజా జ్యోతి)** సురక్షిత ప్రజా రవాణా సౌకర్యాలను ప్రతి పల్లెకు చేర్చి మహాలక్ష్మి పథకాన్ని ఎక్కువ మొత్తంలో మహిళల వినియోగించుకోవడానికి బోథ్ నియోజకవర్గ మారుమూల ప్రాంతాల్లో ఆర్టీసీ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ధన్నూర్ బి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేరడిగొండ-వడూర్-ధన్నూర్ బి - బోథ్ ఆర్టీసీ సేవలు ప్రారంభం సందర్భంగా ధన్నూర్ గ్రామానికి విచ్చేసిన ఆర్టీసీ బస్సుకు గ్రామ యువకులు, ప్రజలు స్వాగతం పలికారు అనంతరం ఆర్టీసీ బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి సిబ్బందిని శాలువాతో సత్కరించారు. ఈ మార్గంలో బస్సు ప్రయాణించడం వల్ల ప్రజా సంబంధాలు మెరుగుపడతాయని, గ్రామీణ ప్రాంతాలు మరింత అభివృద్ధికి తోడ్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బస్సు సౌకర్యానికి కృషి చేసిన నిర్మల్ డిపో మేనేజర్ మరియు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


## రాజీవ్ గాంధీ ఆశయాలు యువత కు స్ఫూర్తి

మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి
రాజీవ్ గాంధీ జ్యోతి యాత్రకు ఘన స్వాగతం



**ఆదిలాబాద్ బ్యూరో, మే 17, (ప్రజా జ్యోతి)** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మర ణీయమని, ఆయన ఆశయాలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయ ని ఆదిలాబాద్ వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. తమిళ నాడులోని శ్రీ పెరంబదూర్ నుంచి ఢిల్లీలోని వీరభూమి వరకు కొనసాగుతున్న రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర ఆదివారం ఆదిలాబాద్కు చేరుకుంది. ఈ సంద ర్భంగా నియోజకవర్గం ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, మాజీ మా ర్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డితో కలిసి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి డీసీసీ కార్యాలయంలో జ్యోతి యాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. రాజీవ్ గాంధీ దేశంలో సమాచార సాంకేతిక రంగానికి పునాది వేసిన దూర దృష్టి కలిగిన నాయకుడని కొ నియాడారు. యువతకు కొత్త అవకాశాలు కల్పిస్తూ ఆధుని క భారత నిర్మాణానికి ఆయన విశేష కృషి చేశారని తెలిపా రు. రాజీవ్ గాంధీ మృతి దేశా నికి తీరని లోటని పేర్కొన్నా రు. ఆయన ఆశయాలు, సి ద్ధాంతాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసు కెళ్తుందని తె లిపారు. ప్రతి ఏడాది రాజీవ్ గాంధీ స్మారక జ్యోతి యాత్ర నిర్వహిస్తున్న శామ్యూల్ ద్రవ్యం, యాత్ర బృందాన్ని అభి నందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ నాయకులు, కార్య కర్తలు, ప్రజాప్రతినిధులు పా ల్గొన్నారు.

## ఆదివాసి హక్కుల పోరాట స మితి "తుడుందేబ్బ" రాష్ట్ర అ ధ్యక్షులుగా గోడం గణేష్




**ఆదిలాబాద్ బ్యూరో, మే 17, (ప్రజా జ్యోతి)**ఆదివాసి హక్కుల పోరాటస మితి (తుడుం దెబ్బ) రాష్ట్ర అ ధ్యక్షులు గా గోడం గణేష్ ఏక గ్రీవంగా ఎన్నిక య్యారు. ఆదిలాబాద్ కు చెందిన గోడం గణేష్ గతంలో కొంతకాలంగా మా వోయిస్టుల తో కలిసి అజ్ఞాతం లో ఉండి పోరాడి అందులో నుండి బయటకు వచ్చి తు దుందెబ్బ లో చేరి ఆయన ఆదివాసి గిరిజనుల సమస్యల సాధన కోసం అలు పెరగని పోరాటాన్ని ప్రారంభించారు.హనుమకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుందే బ్బ" ఐక్యత సభలో ప్రముఖ ఆదివాసి ఉద్యమ నాయకు డు గోడం గణేష్ నిఏకగ్రీవం గా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్ను కోవడం జరిగింది. ఈ ఎన్నిక ఆదివాసి ఉద్యమ చరిత్రలో ఒక కీలక మలుపుగా భావించ బడుతోంది.దశాబ్దాలుగా ఆది వాసుల హక్కులు, జల- జంగల్- జమీన్ పరిరక్షణ, పోడు భూముల సాధన, గిరిజన భూముల రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న గోడం గణేష్ కి ఈ బాధ్యత అప్పగిం చడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసి సంఘాలు, యువత, విద్యార్థి నాయకులు, మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పోడుభూముల హక్కుల సాధన కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో ఆయన ముందుండి నాయకత్వం వ హించారు. అడవుల్లో తర త రాలుగా జీవిస్తున్న ఆదివాసులకు భూమి హక్కులు కల్పిం చాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ధర్నాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వ హించారు.లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాల నే అంశంపై గోడం గణేష్ తన బలమైన స్వరం వినిపించా రు. నిజమైన ఆదివాసుల హ క్కులు, ఉద్యోగాలు, విద్యా అవకాశాలు పరిరక్షించబడా లని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి పలు మార్లు తీసుకెళ్లా రు.ఆదివాసులపై జరుగుతు న్న అన్యాయాలు, అక్రమ భూ కబ్జాలు, పోలీస్ కేసులు, అట వీ శాఖ అధికారుల వేధింపులు, ఆశ్రమ పాఠశాలల సమ స్యలు, నిరుద్యోగ యువత సమస్యలు వంటి అనేక అంశా లపై నిరంతరం పోరాటం కొన సాగించారు.ఈ ఉద్యమాల నే పథ్యంలో ఆయనపై పలు కే సులు నమోదైనప్పటికీ, కేసు లకు భయపడకుండా "ఆది వాసి హక్కుల కోసం చివరి శ్వాస వరకు పోరాడు తాను" అనే దృఢ సంకల్పంతో ఉద్య మాన్ని కొనసాగిస్తు న్నారు.ఆదివారం జరిగిన ఎన్నికతో రాష్ట్రంలో ఆదివాసి ఉద్యమం మరింత బలోపేతం అవుతుం దని, ఆదివాసి ఐక్యతకు ఇది కొత్త దిశానిర్దేశం అవుతుందని ఉద్యమ నాయకులు పేర్కొ న్నారు."ఇది ఒక వ్యక్తి గెలుపు కాదు... ఆదివాసి ఆత్మగౌరవం గెలుపు" అని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు పంటను కాపాడుకోవాలి

**ఎ ఈ రామ్ సింగ్ వెల్లడి**

**ఖానాపూర్ మే 17(ప్రజా జ్యోతి)** ఖానాపూర్,కడెం,పెంబి, దస్తురాబాద్ ,మండల కు చెందిన రైతాంగం పండించిన పంటల తోపాటు గడ్డి కట్టలు మొక్క చొప్ప కట్టలు కరెంట్ లైన్ దగ్గర్లో పెట్టకుండా జాగ్రత్త వహించాలని విద్యుత్ శాఖ అధికారి రామ్ సింగ్ ఒక ప్రకటన తెలిపారు గతంలో ఖానాపూర్ 132 కెవి సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో రైతు పంటలు విద్యుత్ వల్ల కాలిపోవడం జరిగిందని గుర్తు చేశారు కష్టపడి పండించిన పంటలు గడ్డి కట్టలు కాలిపోకుండా ఉండాలంటే జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు గతంలో విద్యుత్ షాక్‌కు గురైపంటలు కోల్పోయిన రైతులు ఈ విషయాలను గమనించి జాగ్రత్త వహించాల్సిందిగా రామ్ సింగ్ రైతుల్ని ప్రకటనలో కోరారు

## లింగట్ల గ్రామానికి బస్సు సర్వీస్

**- -హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**




**నేరడిగొండ మే 17 (ప్రజా జ్యోతి):**మారుమూల గ్రామాల ప్రయాణికుల ఇబ్బందులను తొలగిస్తూ, నూతన బస్సు సర్వీసును పునరుద్ధరించినందుకు బోథ్ శాసనసభ్యులు డా. అనిల్ జాదవ్ కు లింగట్ల గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిర్మల్ డిపో నుండి వడూర్ వరకు (వయా కొరిటికల్, లింగట్ల, ఆరేపల్లి, తాంద్ర) బస్సు నడిచేలా ఎమ్మెల్యే ప్రత్యేక కృషి చేశారు. దీనిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్ తో పాటు గ్రామ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## కొమురం భీం జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఆదేశాల మేరకు

**కాగజ్నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం లో భాగంగా**

**200 మంది మాలిని గ్రామస్తులకు నిత్యా వసర సరుకుల పంపిణీ**





**మే 17, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం మాలిని గ్రామంలో రాబిన్ హుడ్ ఆర్మీ ఇంటర్నేషనల్ ఎన్జీవో ల సహకారంతో పోలీ సులు మీకోసం కార్య క్రమంలో భాగంగా కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఆదేశాల మేరకు కాగజ్ నగర్ రూరల్ పోలీసులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార స్వామి ఆధ్వర్యం లో కాగజ్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాలిని గ్రామంలోని 200 మంది గ్రామస్తులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి 5 కిలోల బియ్యం, రెండు కిలోల గోధుమ పిండి, రెండు కిలోల పప్పు, ఒక కిలో ఉప్పు, మిర్చి పౌడర్ పంపిణీ చేయడం జరిగిం దని కాగజ్నగర్ రూరల్ సీఐ కుమార స్వామి తెలిపారు. చేశారు. కాగజ్నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ.. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు. అసాంఘిక కార్యకలా పాలకు గ్రామస్తులు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు లేదా కొత్త వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమ నించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అదేవిధంగా యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా దూరంగా ఉండి విద్య, ఉపాధి మరియు మంచి భవిష్యత్తుపై దృష్టి పెట్టా లని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో కాగజ్‌నగర్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్, పెంచికల్పేట్ ఎస్సై అనిల్ కుమార్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తొడసం కైలాష్ అనువాదించిన వాటర్, సానిటేషన్, పరిశు భ్రత(గోండు బాషా) ఫ్లిప్ చార్ట్ ను ఆవిష్కరించిన ఐటిడిఏ పీఓ




**ఆదిలాబాద్ బ్యూరో, మే 17, (ప్రజా జ్యోతి)** తొడసం కైలాష్ అనువాదించి న వాష్ వాటర్, సానిటేషన్, పరిశుభ్రత ఫ్లిప్ చార్ట్ ను (నంది వాటర్ ) అవగాహణ పుస్త కమును శనివారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఉట్నూర్ ఛాంబర్ లో పిఓ మంద మక రందు ఆవిష్కరించారు. ఈ అవగాహన మెటీరియల్ స్థా నిక గిరిజన ఆదివాసీలకు వారి మాతృ భాషలో సురక్షిత మైన మంచి నీటి పైన అవగా హన చేసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని తొడసం కైలాష్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఉట్నూర్ కి వివరించారు. మనకు సోకే వ్యాధులలో ఎక్కువ శాతం మనం త్రాగే నీటితోనే ఎక్కువ సోకే అవకాశం ఉందని, అం దుకే మారుమూల గిరిజన ప్రాంతాలలో వారి మాతృభా షలో ఈ యొక్క చిన్న ఫ్లిప్ చార్ట్ తయారు చేశానని కైలా ష్ తెలిపారు. కైలాష్ కృషిని పిఓ మంద మకరందు ప్ర శంసించారు. ఇంకా గోండి, తెలుగు మల్టీ లింగ్వల్ మెటీ రియల్ తయారు చేయాలని సూచించారు. అనంతరం తా ను గోండి భాషలో రచించిన "పండోక్న మహాభారత్ కథ" సోభత ఖడి" పుస్తకాలను ఉట్నూర్ పిఓ మంద మకరందు కి బహుకరించారు. ఈ కార్యక్రమంలో మల్టీ లింగ్వల్ కోర్డినేటర్ తొడసం దేవ్ రావ్, నంది వాటర్ ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ శివ, ఉపాధ్యా యులు గోడం జ్యోతిరాం, పుర్క ఓం ప్రకాశ్, కుమ్రలాల్ షావ్, సోయం రామ్ జోతిరాం, సిడాం కేశవ్, మెస్రం హ నుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి మాటలు మాట్లాడకు

**నా స్థాయి ముందు నువ్వెంత**

**మాజీ మున్సిపల్ చైర్మన్ జా బీర్ అహ్మద్ ను హెచ్చరించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 17, (ప్రజా జ్యోతి)** అబద్ధపు మాటలతో 15 సం వత్సరాల పాటు బైంసా మున్సిపల్ చైర్మన్ గా పనిచేసి ప్ర జలకు చేసిందేమీ లేదని,ప్రజా క్షేత్రంలో ఓడిపోయి మాజీ ము న్సిపల్ వైస్ చైర్మన్ జాబిర్ అహ్మద్ మతి భ్రమించి మాట్లా డుతున్నారని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అన్నారు. ఇలాంటి అబద్ధపు మాటలను ప్రజలు నమ్మరని, ముందుగా నీ స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని హి తవు పలికారు. కోఆప్షన్ ఎన్ని కల్లో మా బిజెపి కౌన్సిలర్ ను తప్పుదోవ పట్టించి, గెలవాల ని చూశారని ఇదేనా మీ రాజ నీతి అని ప్రశ్నించారు. తనపై చేసిన ఆరోపణలు రుజువు చేస్తే దేనికైనా సిద్ధమన్నారు. రాక్షస పాలనను అంత మొందించడానికి గత మున్సిపల్ ఎన్నికల్లో నిన్ను చిత్తు చేయడం జరిగిందన్నారు. నీ మా య మాటలు, గారడి మాటలకు కాలం చెల్లిందని, తాను ఎమ్మెల్యే నని, నియోజకవర్గ ప్రజా ప్రతినిధినని, నీస్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడి తే బాగుంటుందన్నారు. ప్రజా బలమున్న నాయకుడినని అ నవసరపు మాటలు మాట్లాడి తే తగిన రీతిలో బుద్ధి చెబు తామన్నారు.

## మే 20న మెడికల్ షాపుల బందు కు సహకరించాలని ఖానాపూర్ అసోసియేషన్ పిలుపు

**ఖానాపూర్ మే 17( ప్రజా జ్యోతి )** ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ పిలుపు మేరకుదేశవ్యాప్తంగా ఈ నెల 20వ తేదీన మెడికల్ షాపులు బంద్ సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కుమారం రాము శనిగారపు రాజేంద్రప్రసాదులు బందు కు సహ కరించాలని ప్రకటనలో కోరారు ఆన్‌లైన్‌లో మందుల విక్రయా లను వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్, డ్రగ్గిస్ట్ బంద్‌కు పిలుపునిచ్చిందని తెలిపారు ఆన్‌లైన్ ద్వారా నకిలీ, ప్రమాదకర మందులు విక్రయాలు పెరుగుతున్నాయని, కార్పొరేట్ సంస్థల భారీ డిస్కౌంట్ల వల్ల చిన్న మెడికల్ షాపులు నష్టపోతున్నాయని సంఘం ఆరోపించింది. కోవిడ్ సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ మందుల విక్రయాలకు సంబంధించిన నిబంధనలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన చేపడుతున్నట్లు సంఘ నాయకులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి కామోజీ శ్రీనివాస్ మహేందర్, జావిద్ వెంకటేష్ గౌడ్ చంద్రశేఖర్, శ్రీనివాస్,శ్రీధర్ వెంకట్రామ్ రెడ్డి,వెంకటరమణ మధుసూదన్,రాజ్ కుమార్లు 20న బందు చేసి మద్దతు ఇవ్వాలని కోరారు ఇప్పటికే దేశవ్యాప్తంగా 12.40 లక్షల మెడికల్ షాపులు మూతపడ్డాయని సంఘం వెల్లడించారు. ఈ బంద్‌కు ఖానాపూర్ మెడికల్ అసోసియేషన్ తరపున పూర్తి మద్దతు ఇస్తున్నామని అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రాము రాజేంద్రప్రసాదులు అన్నారు బందుకు సహకరించాలని ప్రకటన కోరారు


## ఆసిఫాబాద్ జిల్లాలో పశువుల సంతలు బంద్

**బక్రీద్ వేళ అక్రమ రవాణాకు చెక్: కలెక్టర్ హరిత**

**9 నుంచి ధ్రువపత్రాలు ఇచ్చినా ఆగని అక్రమ రవాణా**

**తప్పని పరిస్థితుల్లో సంతల మూసివేత**

**తదుపరి ఆదేశాల వరకు నో సంతలు**



PROCEEDINGS OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE
KUMURAM BHEEM ASIFABAD DISTRICT
Present: Smt.K Haritha, IAS,

Proc.No.H3/515/2026, Dt:16/05/2026

Sub: Enforcement of Animal Welfare Laws - Closure of weekly livestock shandies to prevent illegal transportation of animals and to safeguard animal welfare and lawful livestock regulation – Orders – Issued- Reg.

Ref: District Veterinary & Animal husbandry Officer Kumuram Bheem Asifabad Lr.Roc No 173/T/2026, Dt:15.05.2026

-oo0oo-

ORDER:

For enforcement of Animal Welfare Laws during Bakrid 2026, VASs were deployed at shandies and the issuance of transport certificates for livestock shandies in the district have commenced from 09/05/2026.

However, it has been brought to the notice of the undersigned through the reports cited, that there is an abnormal increase in the inflow of animals into the shandies and the situation requires immediate preventive attention in the interest of animal welfare and lawful livestock regulation.

Therefore, it is hereby ordered that the weekly livestock shandies situated in Kumuram

**ఆసిఫాబాద్ మే 17 ప్రజా జ్యోతి** బక్రీద్ నేపథ్యంలో జంతు సంక్షేమ చట్టాల అమలులో భాగంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వారాంత పశువుల సంతలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హరిత ఉత్తర్వులు జారీ చేశారు. /515/2026, ది:16/05/2026 ప్రకారం, బక్రీద్ సం దర్భంగా సంతల్లోకి పశువుల రాక అసాధారణంగా పెరిగిందని, అక్రమ రవాణా విపరీతమైందని నివేదికలు అందాయని కలెక్టర్ పేర్కొన్నారు. జంతు హింసను అరికట్టేందుకు, చట్టబద్ధ పశు రవాణాను క్రమబద్ధీకరించేందుకే తక్షణమే సంతలను మూసివేయాలని ఆదేశించారు. మే 9 నుంచి సంతల్లో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లను నియమించి రవాణా ధ్రువపత్రాలు జారీ చేస్తున్నా అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు జిల్లా వ్యాప్తంగా ఎలాంటి పశువుల సంతలు నిర్వహించరాదని అధికారులను ఆదేశించారు

# రాజీవ్ జ్యోతీ యాత్రకు స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

### రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

### కొనియాడిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, మే 17, (ప్రజా జ్యోతి)** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేవని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. తమిళనాడులోని శ్రీ పెరంబదూర్ నుండి ఢిల్లీలోని వీర భూమి వరకు సాగుతున్న రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర ఆదివారం ఆది లాబాద్ కు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో మార్కె ట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీ కాంత్ రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి ల తో పాటు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన జ్యోతీ యాత్ర కు ఘన స్వాగతం పలికా రు. 1984 నుండి 1989 వర కు ప్రధానిగా దేశంలో ఐటీ వి ప్లవానికి నాంది పలికిన గొప్ప మహానీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన చాలా చిన్న వయసులోనే ప్రా ణాలు కోల్పోవడం దేశానికి తీ రనిలోటని అన్నారు. ఆయన మెమోరియల్ యాత్రను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్న శా మ్యూల్ ద్రవ్యమ్ కి ఆయన బృందానికి అభినందనలు తె లిపారు. రాజీవ్ గాంధీ ఆశ యాలను ఆయన సిద్దాంతా లను ముందుకు తీసకెళ్లతా మని ఆయన అన్నారు. ఆయన యాత్రకు స్వాగతం పల కడం గొప్ప గౌరవంగా భావిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీ డర్ బండారి సతీష్, ఆదిలా బాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షు లు కిజర్ పాషా, నాయకులు బెజ్జంకి అనిల్, మోతిరామ్, గౌలి సంజయ్, పరమేశ్వర్ శ్రీకర్ గౌడ్, కుదురుపాక సురేష్ కోలా నర్సింలు తొడసం దౌలత్ రావు, షకీల్, రఫీక్ సురేందర్, దేరా కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ జిల్లాలో విద్యా వారోత్సవాలు విజయవంతం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఘనంగా విద్యా వారోత్సవాల ముగింపు వేడుకలు**

**ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 17, (ప్రజా జ్యోతి)** అన్ని శాఖల సహకారంతో ఆదిలాబాద్ జిల్లాలో విద్యా వారోత్సవాలు విజయవంతం అయ్యాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాల న –ప్రగతిప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా ఆదివా రం జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన “విద్యా విజ యోత్సవం” ముగింపు వేడుకల్లో ఆయన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్‌తో కలిసి ముఖ్య అతిథిగా హా జరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 11 నుండి మే 17 వరకు వారం రోజుల పాటు అత్యంత వైభవంగా విజయవంతంగా ముగిశాయని, వారం రోజుల పాటు జరిగిన ఈ విద్యావారో త్సవాలలో స్కూల్ ఎడ్యుకేష న్, ఇంటర్మీడియట్, టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్లు ఉ మ్మడిగా సమన్వయంతో ఎంతో కృషి చేశాయని అభినం దించారు. రాబోయే విద్యా సంవత్సరంలో విద్యా ప్రమా ణాలు, ఫలితాలు మెరుగు ప డాలంటే విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం అత్యంత కీలకమని, ప్రతి విద్యార్థికి క నీసం 75 శాతం హాజరు ఉం డేలా ఉపాధ్యాయులు, జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. పాఠశాలలకు సరిగ్గారాని విద్యార్థుల ఇళ్లను ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ స్వయంగా సందర్శించి, వారి సమస్యలను తెలుసుకుని, వారిలో ఉన్న ప్రతికూలత లను తొలగించి క్రమం తప్ప కుండా బడికి వచ్చేలా ప్రోత్స హించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టి లో ఉంచుకుని కేవలం సాంప్రదాయ కోర్సులైన ఇంజనీరింగ్, మెడిసిన్ మాత్రమే కాకుండా మారుతున్న కాలానికి అను గుణంగా సరికొత్త కెరీర్ గైడెన్స్ అందించాలని ఉపాధ్యాయు లను కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా సై న్స్, కోడింగ్, స్టాటిస్టిక్స్ వంటి సరికొత్త సాంకేతిక విభాగాలపై విద్యార్థులకు అవగాహన క ల్పించాల్సిన అవసరం ఉంద న్నారు. అలాగే విద్యార్థుల ప్ర గతిని సమీక్షించడానికి క్రమం తప్పకుండా తల్లిదండ్రుల స మావేశాలు ఏర్పాటు చేయా లన్నారు. రాబోయే విద్యా సం వత్సరం నుండి పాఠశాల విద్యాశాఖలో ‘సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్’ ను, ఇంటర్మీడియట్ వి ద్యార్థుల కోసం ప్రభుత్వ జూని యర్ కాలేజీల్లో ‘మిడ్ డే మీ ల్స్’ ను ప్రభుత్వం ప్రారంభించ నుందని, ఇది విద్యార్థుల ఆరోగ్యానికి, హాజరు శాతానికి ఎం తో తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వారంరోజుల పాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యా శాఖల అధికారులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు, తల్లి దండ్రులకు కలెక్టర్ రాజర్షి షా తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం గత విద్యాసంవత్సరంలో ఉత్త మ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులను (టాపర్స్), విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యా యులను, కళాశాల ప్రిన్సిపా ల్లను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఘనంగా శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాలను అంద జేశారు. ఆ తదుపరి బాల కేంద్రం పుస్తక నిధి పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంట ర్మీడి యట్ విద్యాశాఖ అధికారి గ ణేష్ జాదవ్, ఏఎంఓలు లక్ష్మణ్, అజయ్ జిల్లాలోని పాలిటె క్నిక్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు, బోధన సిబ్బంది, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో చేరడం ఆందోళనకరం

**సిర్పూర్ (టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ రావు**



**మే 17, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ భవనంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ విద్య వారోత్సవాలో భాగంగా నిర్వహించిన విద్యా విజయోత్సవంలో పాల్గొని జిల్లా కలెక్టర్ కె. హరిత,అడిషనల్ కలెక్టర్ యువరాజ్ మార్మాట్, విద్యాధికారి లలితా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ మున్సిపల్ చైర్మన్ ఆకాష్ లతో కలిసి సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అట్టి సందర్భంగా మాట్లా డుతూ.బడీడు పిల్లలు మూడింట రెండో వంతు ప్రైవేట్ పాఠశాలల్లో చేరు తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యా యులు ఉన్నా, మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలతో ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడగలిగినప్పుడే ప్రభుత్వ పాఠశాలల మునగడ సాధ్యమవు తుందని తెలిపారు. అనంతరం పదో తరగతి అదేవిధంగా ఇంటర్ లోన్ల ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో అలీ బిన్ అహమ్మద్, ఉపాధ్యాయులు, క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ తీర్మానం చేయకుండా, సర్పంచ్, ఉప సర్పంచ్ అమోదం లేకుండా

**1 లక్ష 2 వేల 297 రూపాయల నిధులను నిబంధనలకు విరుద్ధం గా డ్రా చేశారని**

**బిబ్రా గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ కార్యదర్శి పై చేసిన ఫిర్యాదు మేరకు:**

**జరిపిన విచారణలో బిబ్రా కార్యదర్శి సుమలత సస్పెండ్:బి**

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత:బిబి**



**మే 17 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి::** విధుల లో నిబంధనలు పాటించని పంచాయితీ కార్యదర్శి సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని దహేగాం మండలం బిబ్రా గ్రామ పంచాయతీలో సర్పంచ్, ఉపసర్పంచ్ లు కార్యదర్శి పై చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా పాలన అధికారి ఆదేశాల మేరకు చేసిన విచారణలో పంచాయతీ కార్యదర్శి డి.సుమలత గ్రామపంచాయతీ తీర్మానం, సర్పంచ్, ఉపసర్పంచ్ ఆమోదం లేకుండా 1 లక్ష 2 వేల 297 రూపాయల నిధులను నిబంధనలకు విరుద్ధంగా డ్రా చేశారని, ఇతర చెల్లింపులలో నిబంధనలు పాటించలేదని తేలడంతో సదరు పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె హరిత తెలిపారు.గ్రామపంచాయతిలో నిధులు చెల్లింపు పారదర్శకంగా చేయాలని, నిబంధనలు అతిక్రమించినా సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హరిత తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై

**కాంగ్రెస్ పార్టీలో చేరిన కన్నెపల్లి గ్రామ సర్పంచ్ మోర్లే పార్వతి**

**స్వాగతించి పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పిన ఎమ్మెల్సీ దండే విటల్:**



**మే 17, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని కౌటాల మండలం కన్నెపల్లి గ్రామ సర్పంచ్ మోర్లే పార్వ తి ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలోకి ఆహ్వానిం చి, స్వాగతించిన ఎమ్మెల్సీ దండే విఠల్ సర్పంచ్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సర్పంచ్ పార్టీలో చేరారని తెలిపారు. కన్నెపల్లి గ్రామ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ విద్యా వారోత్సవాలు భాగంగా

**స్కూల్ టాపర్ గా నిలిచిన మదిహభాను కు అభినందించి జిల్లా అదనపు కలెక్టర్ యువ రాజ్ మర్మాట్,సిర్పూర్ (టి) ఎమ్మెల్యే హరీష్ బాబు**

**జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి అవార్డు అంద జేసిన జిల్లా కలెక్టర్ కె. హరిత**




**మే 17 సిర్పూర్ (టి) నియోజక వర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) కాన్స్టెన్సీ హెడ్ కోటర్ సిర్పూర్ (టి) మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఇస్మాయిల్ కుమార్తె మదిహా భాను కు అభినందిం చి అవార్డు అందజేసిన జిల్లా కలెక్టర్ కె. హరిత. మదిహా భాను జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో ఉర్దూ మాధ్య మంతో పదో తరగతి చదువుతూ గత నెలలో వెలువడిన పదో తరగతి ఫలితాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్కూల్ టాపర్ గా నిలవడంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో నిర్వహిస్తున్న విద్య వారోత్సవాలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయం లో జిల్లా కలెక్టర్ కె.హరిత,అదనపు కలెక్టర్ యువ రాజ్ మర్మాట్,జిల్లా విద్యా ధికారి, సిర్పూర్(టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు,జిల్లా అధి కారులు, ప్రజా ప్రతినిధు లతో కలిసి ఈ స్కూల్ టాపర్గా నిలిచిన మదిహా భాను కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం మదిహా భాను కు జిల్లా కలెక్టర్ హరిత అవార్డు అందజేశారు. జిల్లా కలెక్టర్ హరిత మాట్లాడుతూ మదిహా ఇదే మాదిరిగా పట్టుదల తో ఉన్నత చదువులో కూడా అతి ఉత్తమ ప్రతిభతో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ప్రణాళిక బద్ధంగాముందుకు. వెళ్లాలని కాంక్షించారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఉన్నత చదువు లు అభ్యసించి భవిష్యత్తు లో మంచి స్థానంలో నిలిచి ఏదైనా శాఖలో ప్రభుత్వ ఉద్యోగిగా స్థిరపడి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.

## అడిగామ (కే) రోడ్డుపై వంతెన ప్రారంభించిన ఎంపీ జి.నగేష్



**ఇచ్చోడ, మే 17, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ నుండి అడెగామ (కె), రోడ్డుపై దీర్ఘకాలికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య రోడ్డు పై వంతెన నిర్మాణానికి మంజూరు చేసి ఆదివారం ఆదిలా బాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ తన చేతుల మీ దుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పథంగే బ్రహ్మనంద్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెం బర్ తాటిపల్లి గంగాధర్ రావు, రైల్వే బోర్డ్ మెంబర్ గణేష్ భో సారే, మాజీ రైల్వే బోర్డు మెం బర్ జి.వి రమణ, బిజెపి ని యోజకవర్గ ఇన్చార్జి కదం బా బా రావు జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు ఆమ్టే, ఆడేగామ సర్పంచ్ కదం విశాల్, మండల పార్టి అధ్యక్షులు రామేశ్ టే హరె, కిషన్ రావ్ సిందే తో పాటు స్థానిక నాయకులు కార్య కర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ చంద్రయ్యకు కన్నీటి వీడ్కోలు

**అంత్యక్రియల్లో కాంగ్రెస్ నేత శ్యామ్ నాయక్, మాజీ సీజేఐ ఎన్వీ రమణ**

**ఆదిలాబాద్ ముద్దుబిడ్డ లేరన్నది తీరని లోటన్న నేతలు**



**ఆసిఫాబాద్ మే 17 ప్రజా జ్యోతి** రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గుండా చంద్రయ్య అంత్యక్రియలు ఆదివారం జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అధికార లాంఛనాల నడుమ ముగిశాయి. శ్వాసకోస సమస్యలతో శనివారం ఆయన కన్నుమూశారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ అంత్యక్రియల్లో పాల్గొని జస్టిస్ చంద్రయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిరుపేద కుటుంబం నుంచి వచ్చి న్యాయ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన చంద్రయ్య గారి మరణం న్యాయ రంగానికే కాకుండా ఈ ప్రాంతానికి తీరని లోటు' అని శ్యామ్ నాయక్ కొనియాడారు. ఈ సందర్భంగా అంత్యక్రియలకు హాజరైన భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణను శ్యామ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని దివంగత న్యాయమూర్తికి అంతిమ వీడ్కోలు పలికారు

## చిగురుమామిడిలో కొనుగోలులో జాప్యం.. రోడ్లపై ధాన్యం కుప్పలు



**చిగురుమామిడి :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సక్రమంగా కొనుగోలు జరగకపోవడంతో రైతులు రోడ్లపైనే ధాన్యం కుప్పలతో నిరీక్షించాల్సి వస్తుంది. 15 రోజుల నుండి కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించేందుకు రైతులు ఎదురు చూస్తున్నారు. చిగురుమామిడి మండలంలోని ముల్కనూరు, రామంచ, గాగిరెడ్డిపల్లి, గునుకులపల్లి, ఇందుర్తి, సుందరగిరి, బొమ్మనపల్లి, రేకొండ తదితర గ్రామాల్లో రైతులు ధాన్యాన్ని రోడ్లపై పోసి ఎదురుచూస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కొందరు నిర్వాహకులు హమాలీలతో కుమ్మక్కై వారికి అనుకూలమైన రైతులకు ధాన్యం కోనుగోలు చేయడం జరుగుతుందని పలు గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. ఇందులో అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడు కొనుగోలు కేంద్రాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ జిల్లా స్థాయి అధికారులను మచ్చిక చేసుకున్నాడని ఆరోపణలు వినబడుతున్నాయి.

## త్వరలో అంగన్వాడీ టీచర్ల భర్తీ.. కరీంనగర్ జిల్లా శిశు సంక్షేమ అధికారిని సరస్వతి



**చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లావ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ల భర్తీని ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలోనే భర్తీ చేయునున్నట్లు జిల్లా శిశు సంక్షేమ అధికారిణి మార్త సరస్వతి అన్నారు. చిగురుమామిడి మండలంలోని లంబాడిపల్లె గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో 61 అంగన్వాడీ టీచర్లు 232 ఆయా పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. రిజర్వేషన్ల ఆధారంగా ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయున్నామని చెప్పారు. ముందుగా 61 అంగన్వాడీ టీచర్ల భర్తీ అనంతరం ఆయాల పోస్టులను పూర్తి చేస్తామని వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. లంబాడిపల్లి లో నిరుపయోగ ఉంటున్న నిరుపయోగంగా ఉంటున్న అంగన్వాడీ కేంద్రంలో రాబోయే విద్యా సంవత్సరానికి ఇన్‌చార్జి అంగన్వాడి టీచర్లతో అంగన్వాడీ కేంద్రాన్ని నడిపిస్తున్నామని, ఇందుకు గ్రామస్తులు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ వద్ద గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామం నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి పేర్కొన్నారు. వీరి వెంట సీడీపీవో శ్రీలత, సూపర్వైజర్ ఇస్రాత్ సుల్తానా, ఉప సర్పంచ్ నక్క ఓదేలు, పంచాయతీ కార్యదర్శి పద్మావతి, అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి, అనురాధ, ధనలక్ష్మి, వార్డు సభ్యులు ఉన్నారు.

## మహారాష్ట్రలో సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ కు అరుదైన గౌరవం

**ఆత్మీయ సత్కారం చేసిన అఖిల భారత పద్మశాలీ సంఘం, భజరంగ్ ధళ్, ఎస్‌డీవీ ఫౌండేషన్ సభ్యులు**

**ఎంత ఎదిగినా మూలలను మర్చిపోను : మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్**

**రాజన్న సిరిసిల్ల** మహారాష్ట్రలోని భీవండిలో ఇటీవలే నూతనంగా ఎన్నికైన సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ కు అరుదైన గౌరవం దక్కింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలుపొందడంతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈక్రమంలో తొలిసారిగా మహారాష్ట్రలోని భీవండిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తొలిసారిగా విచ్చేసిన సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ కు అక్కడితెలంగాణ ప్రజలు, పద్మశాలీసంఘాల నేతలు ఘన స్వాగతం పలికారు.తెలంగాణ సమాచారం అనంతరం భీవండి అఖిల పద్మశాలీ సంఘం, భజరంగ్ దళ్ సభ్యులు, ఎస్‌డీవీ ఫౌండేషన్ సభ్యులు జ్ఞాపికలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏ స్థాయికి ఎదిగినా మన మూలాలను మర్చిపోకూడదని, పద్మశాలీ బిడ్డ ఈ స్థాయికి రావడం సంతోషంగా ఉంది అంటూ భీవండి సమాజం కురిపించిన ఈ ప్రేమ, చేసిన సన్మానం తన జీవితంలో మరిచిపోలేనిదని పేర్కొన్నారు. భీవండి అఖిల పద్మశాలీ సంఘం, బజరంగ్ దళ్, ఎస్‌డీవీ ఫౌండేషన్ నిర్వాహకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి నమ్మకాన్ని ఎప్పటికీ నిలబెట్టుకుంటానని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పుట్టపర్తి రామకృష్ణ, మల్లేశం, రాజేష్, కొంక మల్లేశం, రాజేశం, గాజేంగి రాజు, గడ్డం మహేందర్,లక్ష్మీనారాయణ, దేవయ్య, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## నంది మేడారంలో ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై కేంద్రాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**త్వరితగతిన తూకం చేసి తరలించాలి**

**ఎప్పటికప్పుడు రైతులకు డబ్బులు చెల్లించాలని పార్టీ నాయకుల డిమాండ్**

**ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై ఆగ్రహిస్తూ ఆదివారం బీఆర్ఎస్ నాయకులు కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో తూకం చేయకుండా పేరుకుపోయిన ధాన్యం కుప్పలను వారు పరిశీలించారు. రైతులతో ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు తమ బాధలను బీఆర్ఎస్ నాయకులతో ఏకరువు పెట్టారు. రోజుల తరబడి దాన్యం కొనుగోళ్ల కోసం తాము ఎదురు చూస్తున్నామని వివరించారు. తేమ శాతం నిర్ధారణ అయినప్పటికీ కూడా ధాన్యం తూకం చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ధాన్యం నింపడానికి గోనె సంచులు ఇవ్వడం లేదని రైతుల ఆరోపించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ మండల శాఖ అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ మాట్లాడుతూ వడ్లు కొనుగోలును త్వరిగతన కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షా కాలం సమీపిస్తున్న నేపథ్యంలో ధాన్యం తడిచి రైతులు నష్టపోయే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ధాన్యం తూకంలో ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేస్తామని రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కోతను విధిస్తున్నారని శ్రీధర్ విమర్శించారు. కోతలు లేకుండా వడ్ల కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంది మేడారం ప్యాక్స్ వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లయ్య, మాజీ ఎంపీటీసీ మిట్ట తిరుపతి, పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి పులి నవీన్,నాయకులు దేవి రమణ, నేరేళ్ల లచ్చన్న, పుర్ర గంగన్న, మందపల్లి శివయ్య, సాన సత్తయ్య, మిట్ట రాజయ్య, శ్రీమంతుల విజయ్, బొడ్డు నర్సయ్య,రమణవేణి మల్లేశం, మేకల బాలకుమార్, బొంతల నర్సింగం, యండి రహీం, బొంకురీ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తూ

**నిష్టతులైన టీచర్లతో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ విద్య వారోత్సవాల ముగింపు:**

**విద్య విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లాకలెక్టరేట్,విద్యాశాఖ సమీక్షంగా నిర్వహించిన కార్యక్రమంలో:**

**పదో తరగతి జిల్లా టాపర్లకు ప్రశాంసా**

**పత్రం, జ్ఞాపికతో పాటు 10,000వేల రూపాయల నగదు, నమస్కారం అందజేసిన జిల్లా కలెక్టర్ కె. హరిత:**







**మే 17, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, నిష్ణాతులైన ఉపాధ్యా యులతో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు.ఆదివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యాచరణ లో భాగంగా జిల్లా కలెక్ట రేట్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలోనిర్వహించిన 'విద్యా వారోత్సవాల ముగింపు –విద్యా విజయో త్సవం' కార్యక్రమానికి అదనపు కలెక్టర్ యువ రాజ్ మర్మాట్,సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీశ్ బాబు, గ్రంథాలయ చైర్మన్ కాండె అనిల్ కుమార్,మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాశ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి విద్య వారోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ కే.హరిత మాట్లా డుతూ.. ప్రభుత్వ పాఠ శాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రు లు పిల్లలను ప్రోత్సహించి ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. ఎంఈవోలు ప్రభుత్వ సౌకర్యాలను ప్రజలకు తెలియజేసి ప్రవేశాలు పెంచాలని సూచించారు. అనంతరం 10వ తరగతి లో జిల్లా టాపర్లుగా నిలి చిన ముగ్గురు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల జిల్లా టాపర్లు ముగ్గురు, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేశారు.అదేవిధంగా మండల టాపర్లు, ఉల్లాస్ వాలంటీర్లకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్య క్రమంలో డీఈవో లలిత, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, పీఏసీఎస్ చైర్మన్ అలీ బిన్ అహ్మద్, మున్సిపల్ వైస్ చైర్మన్ అహ్మద్, ఏసీజీఈ జనార్ధన్, క్వాలిటీ కో–ఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, కో–ఆర్డినేటర్లు లతీఫ్, శాంతి కుమార్, భాగ్యలక్ష్మి, ఎంఈవో రాథోడ్ సుభాష్, వివిధ మండలాల విద్యాధి కారులు ప్రజాప్రతి నిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు